# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 215 | గురువారం 26-12-2024 | పేజీలు : 8 | వెల-6




## కేంద్ర మంత్రులతో సీఎం భేటీ

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో**

**ఎన్డీయే నేతల సమావేశం**

**కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా,**

**అశ్వినీ వైష?వ్‌తో చంద్రబాబు భేటీ**

**సదా అటల్ వద్ద పూల మాల వేసి నివాళులర్పించిన చంద్రబాబు**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందరరేగా కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, అశ్వినీ వైష?వ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు.

రాష్ట్రంలోని పలు రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష?వ్‌తో చర్చించినట్లు సమాచారం. అలాగే అమిత్ షా, జేపీ నడ్డాతో రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించినట్లు తెలుస్తోంది.

అంతకుముందు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందరరేగా ఢిల్లీలోని ఆయన సమాధి సదా అటల్ వద్ద పూల మాల వేసి చంద్రబాబు నివాళులర్పించారు.



## ఉపాధి హామీకి మెదక్ చర్చియే స్ఫూర్తి

### వందేండ్ల కిందే పనికి ఆహార పథకం

**ఇందిరమ్మ ఇండ్లలో దళిత క్రిస్టియన్లు, గిరిజనులకు ప్రాధాన్యం**

**చర్చి నిర్వహణ కోసం రూ.30 కోట్లు**

**మాది పేద ప్రజల ప్రభుత్వం**

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తం**

**మెదక్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

దేశంలో అమలవుతున్నజాతీయ ఉపాధి హామీ పథకానికి మెదక్ చర్చి నిర్మాణమే స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాల్లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వందేళ్ల క్రితం కరువు కాటకాలతో ప్రజలు ఆకలి దప్పులతో అలమటిస్తున్న సమయంలో పనికి ఆహార పథకం కింద మెదక్ లో చర్చి నిర్మాణం చేపట్టారని, ఎంతో మంది పేదలకు పదేళ్ల పాటు పని కల్పించి భోజనం పెట్టే ఆలోచనతో చర్చి నిర్మాణం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో కూలీలకు పని కల్పించేందుకు ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకాన్ని



## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం

### త్వరలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు..?

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దాన కిశోర్ స్టేట్ మెంట్ ను ఏసీబీ రికార్డ్ చేసింది. 7 గంటల పాటు స్టేట్ మెంట్ రికార్డ్ చేసింది ఏసీబీ. త్వరలోనే మాజీ మంత్రి కేటీఆర్, అరవింద్ కుమార్ లకు ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దానకిశోర్ స్టేట్ మెంట్ ఆధారంగా ఏసీబీ విచారించనుంది.

**కేటీఆర్ ఆదేశాల మేరకే డబ్బులు బదిలీ?**

దానకిశోర్ నుంచి పలు కీలక డాక్యుమెంట్లను ఏసీబీ స్వాధీనం చేసుకుంది. ఈ కార్ రేస్ కేసులో దానకిశోర్ ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే డబ్బులు బదిలీ అయినట్లు వెల్లడించారు. హెచ్ఎండీఏ ద్వారా ఎఫ్ఈవోకు డబ్బులు బదిలీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు పెంచింది. విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ తో వాంగ్మూలం తీసుకుంది.

-మిగతా 2లో



## గుడివాడ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్

**ఎమ్మెల్యే విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం**

**44 గ్రామాల తాగునీటి సమస్యపై యుద్ధప్రాతిపదికన చర్యలు**

**జనవరి నాటికి ఆయా గ్రామాలకు తాగునీరు అందిస్తామని వెల్లడి**

కలుషిత నీటితో జనం ఇబ్బంది పడుతున్నారని, 44 గ్రామాల ప్రజల తాగునీటి సమస్యను తీర్చాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేసిన విజ్ఞప్తిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో కదిలిన యంత్రాంగం రక్షిత తాగునీరు అందించేందుకు పనులు ప్రారంభించింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారంటూ జనసేన నాయకులు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

గుడివాడ నియోజక వర్గంలోని 44 గ్రామాల ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. కలుషిత నీటి వల్ల జనం అనారోగ్యం పాలవుతుండడంతో స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యను డిప్యూటీ సీఎం ద ృష్టికి తీసుకెళ్లారు. పవన్ ఆదేశాలతో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పనులు చేపట్టారు. 40 ఫిల్టర్ బెడ్లను మార్చి, రక్షిత తాగునీరు అందించేందుకు పనులు మొదలు పెట్టారు. ఈ పనులను పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించారు. వచ్చే జనవరి నాటికి 44 గ్రామాల ప్రజల తాగునీటి కష్టాలు తీరుస్తామని చెప్పారు.

**చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు**




ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్ దిశగా

## పాఠశాల విద్యలో సంస్కరణలు

**విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి 16,437 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు**

**పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**జనవరి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**

**ప్రభుత్వ స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ చర్యలు**

-మిగతా 2లో




రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్ది ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్‌ను తెచ్చేందుకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంతంగా క ృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా చర్యలు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా

## తల్లితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్

**నాలుగు రోజుల కడప జిల్లా పర్యటనలో వైఎస్ జగన్**

**పులివెందుల సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు**

**తల్లి విజయమ్మతో కలిసి పాల్గొన్న మాజీ సీఎం**




ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నాలుగు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా ఇవాళ పులివెందుల సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తన తల్లి వైఎస్ విజయమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన తల్లి చేయి పట్టుకుని కేక్ కట్ చేయించారు. కుమారుడిని దగ్గరకు తీసుకుని తల్లి విజయమ్మ ఆప్యాయంగా ముద్దు పెట్టారు. అంతకుముందు క్రిస్మస్ వేడుకల కోసం చర్చికి చేరుకున్న జగన్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక ఇడుపులపాయ ప్రేయర్ హాల్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్, విజయమ్మతో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. గురు, శుక్రవారం కూడా మాజీ సీఎం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కాగా, క్రిస్మస్ వేడుకల సందరరేగా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను జగన్ ఆవిష్కరించారు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్లు

**సంధ్య థియేటర్ ఘటనలో గాయపడ్డ శ్రీతేజ్ ను పరామర్శించిన అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్**

**శ్రీతేజ్ కోలుకుంటున్నాడన్న అల్లు అరవింద్**

**రూ. 2 కోట్ల చెక్కులను దిల్ రాజుకు అందించిన అల్లు అరవింద్**

2లో



# భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

**మార్కాపురం పల్లె వెలుగు** క్రిస్మస్ వేడుకలు మార్కాపురం పట్టణం లో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. పాస్టర్లు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాత ృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహెూన్నత సందేశాల న్నారు. క్రిస్మస్ సందర్భంగా స్థానిక ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాపిస్టు టౌన్ చర్చిలో పాస్టర్ పులుకూరి అమ ృత్ తేజ్ వాఖ్య సందేశం అందించారు. క్వయర్ ప్రత్యేక పాటలు యవ్వనస్తులు ఆలపించారు. చర్చి అధ్యక్షుడు డి.శ్యామ్యూల్, ఉపాధ్యక్షులు ఆర్ధర్, కార్యదర్శి జయరావు, కోశాధికారి రామస్వామి, యూత్, మహిళలు పాల్గొన్నారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ జాన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్ దేవాలయం, హల్లెలూయ మందిరం, తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి తదితర చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం, హిందులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

గిద్దలూరు : మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ చర్చిలతోపాటు ముండ్లపాడులోని సీఎస్ఐ చర్చి, కెవిఎస్‌పల్లి, పలు గ్రామాలలోని చర్చీలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రైస్తవులు ఆయా చర్చీలలో జరిగిన సామూహిక ప్రార్ధనల్లో పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రీస్తు జననం గురించి పలు చర్చిలలో వివరించారు.

తర్లుపాడు : క్రిస్మస్ సందర్భంగా మండలంలోని క్రైస్తవ ప్రార్ధన మందిరాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్ధరాత్రి నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పొదిలి : క్రిస్మస్ సందర్భంగా పురాతాన తెలుగు బాప్టిస్టు చర్చిలో క్రీస్తుబోదనలను ఫాస్టర్లు చదివి వినిపించారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రేమ, కరుణ కలిగిన వ్యక్తి క్రీస్తు అని అన్నారు. స్థానిక బాపిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

**ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



కంభం : కంభం, అర్ధవీడు మండలాలలో పలు చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంభం ఎబీఎం చర్చి, ఆర్‌సీఎం చర్చి, తదితర చర్చిలలో ఫాదర్లు కేకు కట్ చేశారు. క్రీస్తు బోధించి ఆదరించిన శాంతిమార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రతిఒక్కరూ సాటి మానవుల పట్ల, జీవుల పట్ల దయ, కరుణ, సేవాగుణం కలిగి ఉండాలన్నారు. చిన్నారులకు క్రిస్మస్ కానుకలు అందచేశారు.

త్రిపురాంతకం : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి నుంచే మండలంలోని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. త్రిపురాంతకంలోని లూథరన్, ఆర్‌సీఎం, హెబ్రోను, బిలీవర్స్, తెలుగు బాప్టిస్టు, బేతేలుచర్చి, కర్మేలు, హెూసన్నా, పెంతెకోస్తు, షారోను చర్చిలలో ప్రత్యేక ప్రార్ధలను చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు సందేశాలను వినిపించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పెద్దదోర్నాల : క్రిస్మస్ సందర్భగా మండలంలోని పలు చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ క్రమంలో స్థానిక క్రైస్ట్ చర్చిలో పాస్టర్ పాల్‌సర్జన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం పాస్టర్‌పాల్ మాట్లాడుతూ క్రీస్తుజననం సర్వమానవాళికి సంతోషం, సంరక్షణ, సమాదానం కలిగిస్తుందన్నారు. అనంతరం కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు.

కొమరోలు : మండలంలోని అన్ని గ్రామాల్లోని క్రైస్తవ ప్రార్ధనా మందిరాల్లో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలో నిర్వహించారు. మండలంలోని ఆర్‌సీఎం చర్చి, సీఎస్ఐ చర్చి, క్రీస్తు సంఘం, సియోను ప్రార్ధనా మందిరాల్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రీస్తు మానవాళికి చూపిన ప్రేమా, కరుణ, దయ,శాంతి వంటివి ప్రతి వ్యక్తి అలవరుచుకోవాలని ఫాస్టర్లు సందేశం వినిపించారు. ఆయా ప్రార్ధనా మందిరాల్లో క్రీస్తుపుట్టుక సూచికగా పాకలు వేశారు. వివిద సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఎర్రగొండపాలెం రూరల్ : క్రిస్మస్ సందర్భగా మండలం వ్యాప్తంగా వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర అపోస్తులుల దేవాలయం, లుథరన్ బాప్టిస్టు చర్చి, హెూసన్న మందిరాలతో పాటు పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆయా చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీస్తు జననం గురించి ఆలపించిన పాటలకు చిన్నారులు న ృత్యంతో ఆలరించారు.

పుల్లలచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పుల్లలచెరువు, కవలకుంట్ల, కోమరోలు చాపలమడుగు, నాయుడుపాలెం, మల్లాపాలెం, ఉమ్మడివరం, ఐటివరం, యంద్రపల్లి, ముటకుల, మర్రివేములతో పాటు అ న్ని గ్రామాల్లోని క్రైస్తవ ప్రార్ధన మందిరాలు ప్రత్యేక ప్రార్ధనలతో మారుమ్రోగాయి. కార్యక్రమంలో మత పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## కోదండ రాముడు విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్నా మాజీ సీఎం జగన్



**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 25 పల్లె వెలుగు** వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెండో రోజు వైఎస్సార్ జిల్లా పులివెందుల పర్యటన

లింగాల మండలం తాతిరెడ్డి పల్లిలో కోదండ రాముడి విగ్రహ ప్రతిష‘లో పాల్గొన్నారు. గ్రామాన్ని చేరుకున్న మాజీ సీఎంకు గ్రామ ప్రజలు నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా

వైయస్ జగన్ రాకతో తాతిరెడ్డిపల్లిలో పండగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నేత రావడంతో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు, పులివెందుల నుంచి తాతిరెడ్డిపల్లి మార్గమధ్యంలో వైయస్ జగన్ గ్రామ గ్రామానా ప్రజానీకంతో మమేకం అవుతూ,వారిని పలుకరిస్తూ ముందుకు కదిలారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**ఏలూరు ప్రతినిధి డిసెంబర్ 25 పల్లె వెలుగు** ఏలూరు ఎస్ ఎం అర్ నగర్ లో పేకాట స్థావరంపై ఏలూరు రూరల్ పోలీసుల దాడి.. ఈ సందర్భగా

8 లక్షల 10 వేలు నగదు, 25 సెలఫోన్ లు ఒక ద్విచక్ర వాహనం,32 మంది అరెస్ట్. చేసినట్లు సిఐసత్యనారాయణ తెలిపారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని ఆయన తెలిపారు ఈ దాడిలో

దాడిలో పాల్గొన్న ఎస్సైలు దుర్గా ప్రసాద్, దానం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## వర్షాలతో నేల వాలిన వరి పంట

### ఆందోళనలో రైతులు



**బల్లికురవ, పల్లె వెలుగు** గత రెండు రోజుల నుంచి అల్పపీడన ప్ర భావంతో కురుస్తున్న చెదురు మదురు వర్షాలతో కోత దశలో ఉన్న వరి పంట నేల కొరిగింది. ఇప్పుడు భారీ వర్షాలు పడితే పడి పోయిన పంటకు తీవ్ర నష్టం అని రైతులు ఆందోళన చెందుతున్నారు. బల్లికురవ మండలంలోని వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన, ఎస్ఎల్ గుడిపాడు, అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంట కోత దశకు వచ్చిం ది. వర్షాలు లేకుంటే పంట నూర్పిడి చేసేందుకు రైతులు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో వరి పంట మోను బరువు చి న్న పాటి వర్షానికే కింద పడిపోతుందని రైతులు తెలిపారు. కొందరు రైతులు వరి కో త కోయగా ఓదెలు పొలంలో ఉన్నాయని రైతులు తెలిపారు. మబ్బులతో వాతావరణంలో మార్పుతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలావుంటే చేతికి అందే పంట నేల పాలవుతుందని రైతులు తెలిపారు. కొందరు రైతులు వర్షాలు తగ్గితే వరి కోతల కోసేందుకు సిద్ధం అవుతున్నారు.



# ఆఫర్ల వల!

## ఫ్రీ అంటే ఎగబడుతున్న జనం
## రూటు మార్చిన వ్యాపారులు
## ప్రతి షాపు వద్ద హెూర్డింగ్‌లు
## రాజమండ్రి వైపు అందరి చూపు
## నెల రోజులుగా పెరిగిన వ్యాపారం
## కోట్లాది రూపాయల లావాదేవీలు
## కిక్కిరిసిపోతున్న మార్కెట్



**రాజమహేంద్రవర పల్లె వెలుగు**

ఫ్రీ..ఫ్రీ..ఫ్రీ..ఎటు చూసినా ఇవే హెూర్డింగ్‌లు.. ఏ షాపు వద్ద చూసినా పెద్ద ఎత్తు న ఆఫర్లు.. ఒకటి కొంటే రెండు ఉచితం.. రెండు కొంటే నాలుగు ఉచితం.. ఎంత కొంటే అంతా ఫ్రీ..ఇలా అంటేనే జనం ఎగబడుతున్నారు.. ఆ బోర్డులు చూసి లోపలకు వెళ్లారా.. అక్కడంతా మోసమే.. అసలు..నకిలీ సినిమాలా ఉంటుంది.. ఆఫర్లకు ఇచ్చే దుస్తులు ఒకటి.. ఎమ్మార్పీ ధర లపై విక్రయించే దుస్తులు ఒకటి.. తీరా షాపు లోపలకు వెళ్లిన తరువాత ఏదో ఒకటి కొని తెచ్చుకోవాలని.. జేబు ఖాళీ చేసుకుంటున్నారు.

**వ్యాపారులకు పెద్ద పండుగ..**

గోదావరి జిల్లాలకు ప్రముఖ వాణిజ్య కేంద్రం రాజమహేంద్రవరం..ఉమ్మడి తూర్పుగోదావరి జి ల్లా నుంచి రాజమహేంద్రవరం మార్కెట్‌కు పెద్ద ఎత్తున కొనుగోలుదారులు తరలివస్తుంటా రు. ఇదే అదునుగా వ్యాపార సంస్థలు క్రిస్మస్, న్యూ ఇయర్,సంక్రాంతిలను పురస్కరించుకుని ఆఫర్లపై ఆఫర్లతో ఊదరగొతున్నాయి.పండగ పేరు చెబితే చాలు గోదావరి జిల్లాల్లో ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది.. క్రిస్మస్, పెద్ద పండుగ అంటే వదిలేది లేదు.వేలకు వేలు ఖర్చు చేసి షాపింగ్ చేస్తుం టారు.నెలరోజుల ముందు నుంచి సందడి చేస్తారు. ప్రతి ఏటా డిసెంబరు ఒకటో తేదీ నుంచి వ్యాపారం ఆరంభమైపో తోంది.ఇదే అదు నుగా వ్యాపారులు క్యాష్ చేసు కుంటున్నా రు. 50 రోజుల్లోఒక్క రాజమహేంద్రవరంలోనే రూ.వెయ్యి కోట్ల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు.రాజమహేంద్రవరంలో బట్టల షాపులు సుమారు 800 వరకూ ఉంటాయి. జిల్లా మొత్తం అయితే 1200 ఉంటాయి. బంగారం దుకాణాలు రాజమహేంద్రవరంలోనే 500 వరకూ షాపులు ఉంటాయి.జిల్లాలో లెక్కవేస్తే సుమారు 700 వర కూ ఉండొచ్చు.ఇవి గాక మాల్స్. షూమార్ట్‌లు 200 వరకూ ఉంటాయి. పండుగ వస్తుందంటే ఈ మూడింటికి డిమాండ్ ఎక్కువే.దీంతో వ్యాపారులు భారీ ఆఫర్లు పెట్టి క్యాష్ చేసుకుంటున్నారు.

**కొనుగోలుదారుల క్యూ**

రాజమహేంద్రవరం అంటే వస్త్రాలు, గోల్డ్, సిల్వర్ ఇలా ఒకటేమిటి.. వ్యాపారాలకు అంతే లే దు. పెద్ద పెద్ద మాల్స్.. కంపెనీ దుకాణాలు.. ఏది కావాలంటే..ఎంతలో కావాలంటే అంతలో కావా ల్సిన వస్తువులు లభ్యమవుతాయి.దీంతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచే కాకుండా ఇటు శ్రీకాకుళం,అటు విజయవాడలో స్థిరపడిన గోదావరి జిల్లా ప్రజలు షాపింగ్‌కు వస్తారు. అందుకే డిసెంబర్ మొదలుకొని, జనవరి పండగ వరకూ ఇక్కడ వ్యాపారాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. డిసెంబరు నుంచి జనవరి మూడో వారం వరకు వ్యాపారం తారాస్థాయిలో ఉంటుంది. దీనిని ద ృష్టిలో పెట్టుకుని వ్యాపార సంస్థలు పోటాపోటీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.డిస్కౌంట్లు ఇచ్చేస్తున్నా యి.ఒకటి కొంటే ఒకటి ఉచితం,రూ.2 వేల విలువైంది రూ.999లకే, టీ షర్టులు రూ.200, రూ.3 వేల చీర రూ.వెయ్యిలకే, రూ.10 వేలు కొనుగోలుపై 30 శాతం, కొన్ని రకాల వస్త్రాలపై 70 శాతం, ఎంత కొంటే అంతా ఫ్రీ..బంగారు అభరణాలపై తరగు మజూరి రాయితీ లు, వెండి,బంగారు క్వాయిన్లు గిఫ్ట్,గ్రాముకు రూ.300 తగ్గింపు ఇలా ఆఫర్లు,ఎలక్ట్రానిక్స్ గూడ్స్‌పై 30 నుంచి 50 శాతం వరకు డిస్కౌంట్లు ఇలా ప్రతి వస్తువుపై ఆఫర్లు పెట్టి వినియోగదారులకు వ్యాపార సంస్థలు వలవేస్తున్నాయి.పండగల ఆఫర్లకు ఎదురుచూసే వా రుండడంతో ప్రస్తుతం వ్యాపారం కుమ్మేస్తున్నా రు.ఎందుకంటే కొను గోలుదారులు చవక అంటే పరుగులు తీస్తారు.ఒక వ్యాపారి మాట్లాడుతూ 50 రోజుల పాటు జరిగే వ్యాపారంతోనే రాజమ హేంద్రవరంలో ఏడాదంతా నడుస్తాయని చెప్ప డం కొసమెరుపు.రాజమహేంద్రవరంలో సుమారు వెయ్యి కోట్ల వ్యాపారం సాగుతుందంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. ఇతర ప్రాంతాల నుంచి రాజమహేంద్రవరం మా ర్కెట్‌కు వచ్చే వారి కార్లతో పుష్కరాలరేవు నుంచి గోదావరి బండ్ రోడ్డు నిం డిపోతుందంటే ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

**డిస్కౌంట్ వెనుక..**

చీరలు, చిల్డ్రన్ వస్త్రాలు, షూస్, చెప్పల్స్, ఇతర పరికరాలు పండగల సమయంలో ఆఫర్లలో విక్ర యిస్తుంటారు.వాటిని ప్రజలు తక్కువకు వస్తుందని కొనుగోలు చేస్తారు. ఇది ప్రతి ఏడాది జరిగే ప్రక్రియే.ఎమ్మార్పీ రూ.2 వేల చూపించి రూ.500 లకే ఇచ్చేస్తారు. ధరలో అంత వ్యత్యాసం ఎలా ఉంటుంది.వ్యాపారుడు ఏమైనా మన తాతా.. బం ధువా..లేదంటే అన్నా తక్కువక ఇవ్వడానికి. దిగు మతి అయ్యే ఖర్చు కంటే ఆఫర్ ఎలా సెట్ అయ్యిందంటే దానికి కొంత మంది నిషా?తు లు ఇలా చెబుతున్నారు.

వస్తువు తయారీకి అయ్యే ఖర్చుపై ఎట్టి పరిస్థితుల్లోను మార్జిన్ అమౌంట్ వేసుకోకుండా విక్రయాలు జరగవు.. ఆఫర్ ఇచ్చిన వస్తువు స్టాక్ లేకుండా విక్రయాలు చేస్తే పెట్టుబడిపై వంద శాతం లాభం వస్తుంది అదే ఆలస్యం అయ్యే కొద్దీ లాభం తగ్గించుకుని అంటే రూ. 100 వచ్చే చోట రూ.60 వచ్చేలా ప్లాన్ చేసుకుని డిస్కౌంట్ ఆఫర్లు పెడతారనేది నమ్మశక్యం కాని నిజం. పెద్ద ఎత్తున స్టాక్ మిగిలిపోయిన వస్తువు లకు ఆఫర్లు ఇచ్చి సరుకును తోసేస్తారట.. ఎంత ఆఫర్ ఇచ్చినా కంపెనీలకు గిట్టుబాటు అవుతుందనే చెబుతున్నారు. ముంబై, సూరత్ తదితర ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు సరుకును దిగుమతి చేసుకుని దానిపై పది రెట్లు మార్జిన్ వేసుకుని వ్యాపారాలు చేస్తుంటారు. అందువల్ల ఆఫర్లు విచిత్రంగా ఉంటాయి.ఒకటి కొంటే మరొ కటి ఉచితమంటే కాస్త ఆలోచించాల్సిందే మరి..

# జెరూషలేము శాలలో ఘనంగా క్రిస్టమస్ సంబరాలు



## నూతన జీసస్ సర్వలోక నాధుడా, పాటలు ఆవిష్కరించిన బ్రదర్

**పాములపాడు డిసెంబర్ 25 పల్లె వెలుగు**
పాములపాడు మండల కేంద్రంలోని జెరూసలేం మినిస్ట్రీస క్రిస్టమస్ పండుగను ఘనంగా జరిపారు. జెరూసలేం మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, బ్రదర్, శాంసన్ ఏఫ్రా, గారు మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు, మాత్రమే ఈ క్రిస్టమస్ పండుగ కాకుండా, యావత్ ప్రపంచానికి గర్వంగా చెప్పుకోదగ్గ, విశేషమైన పండుగ.క్రిస్మస్ అంటే మొట్ట మొదట వచ్చిన సందేశం భయపడకుడి, ఈరోజు సజీవుని పుట్టినరోజు మనం జరుపుకుంటున్నాము.ప్రభువు నందు సంతోషంగా ఉంటే ప్రతి రోజు క్రిస్మస్ పండగే.సమర్పణ, మనం మన మనసు నీ దేవుని కి,సమర్పించుకోవాలి.ఈ పండుగ నే ఆనందం, సంతోషం.దేవుని లో ఉంటే నిజమైన సంతోషం ఉంటుంది.ఎల్లప్పుడూ సంతోషం గా ఉన్నండి అలాంటి వారికీ ఎప్పుడు యేసయ్య విందే ఇస్తాడు, దేవుని తన పిల్లలకు సంతోష కరమైన శుభవార్త అని నీ ఫలం అధికమవుతుంది. సంతోష కరమైన మనసు ఆరోగ్యం గా ఉంటారు. కాబట్టి క్రిస్మస్ జన్మదిన కాబట్టి అందరూ సంతోష గా ఉండాలి. దేవుని సన్మార్గం లో నడవాలి.అందుకే ఆయన మన సంతోషం కోసం మన పిల్లల సంతోషం కోసం అయన తనకు సత్రం లో స్థలం ఇవ్వకపోయినా ,యేసుక్రీస్తు పశువుల పాకలో పొత్తి గుడ్డలతో చుట్టబడి, తొట్టి లో శిశువు పశువుల పాకలో జన్మించారు.సర్వస ృష్టికర్తయకు దేవాది దేవుడు, ఆదిసంభూతుడు నిజ దేవుడు, సమస్త జీవరాశికి జీవమును, ఊపిరిని దయచేవాడు. అని బైబిల్ తెలియజేయుచున్నది. ఈ లోకంలో మానవులందరూ దేవునికి విరోధముగా, వివిధ దోష కార్యములు చేస్తూ, అనగా దేవుడు అసహ్యించుకునే, కార్యములు,వ్యభిచారము,దొంగతనములు, దురాలోచనలు, నరహత్యలు, అక్రమ సంపాదనలు, పలు ఈ వ్యర్థమైన మత్తు పదార్థములు స్వీకరించుటవలన. పాపములు చేస్తూ దేవునికి దూరమైపోయారు. కావున స ృష్టికర్త అయిన దేవాది దేవుడు. పవిత్రమైన పశువుల పాకలో, మానవాళి కోసం, ఏసుప్రభు వారు జన్మించడం జరిగింది. ఈ క్రిస్మస్ అనగా తానే మానవుడిగా ఈ భూమిపై, పవిత్రమైన జన్మ ఏసుక్రీస్తు వారు జన్మించాడు. మానవులు నిత్యజీవమును పొందుటకు, శాశ్వతమైన, పరిష్కార మార్గమును, ప్రేమ,కరుణ, జాలి, దయ,



ద్వారా మానవాళిలో ఆనందం, నింపిన, ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా.ఈ ఏసుక్రీస్తు జన్మదినమైన, పర్వదినాన్ని ప్రజలంతా ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం నింపడానికి, శత్రువుల సైతం మంచి ప్రవర్తనతో, మారుమనస్సు పొంది. ప్రతి ఒక్కరూ నిత్య పరలోక రాజ్యానికి, వారసులు కావాలని ప్రతి ఒక్కరి గుండెల్లోమన ఏసుప్రభువును చేర్చుకోవాలి.మన కుటుంబాల్లో ఆయన వెలుగులు ప్రసాదిస్తాడు. దైవ సందేశం, బ్రదర్, శాంసన్ ఏఫ్రా గారు, దైవ సందేశంఇచ్చారు. అంతేకాకుండా, యేసుక్రీస్తు జన్మదినము నాటక ప్రదర్శన చేయడం జరిగింది.తదుపరి నూతన జీసస్ సర్వలోక నాధుడా పాటల సీడీ నీ ఆవిష్కరించారు.ఈ ప్రార్థన కూడికలో పాస్టర్ అమ్మగారు, మణిమాలమ్మ గారు, దైవ సందేశం ఇచ్చారు. పాటలు పాడి దేవుని స్తుతించడం జరిగింది. వచ్చిన 2000. ల, మంది విశ్వాసులకు ఆశీర్వాద భోజనం పెట్టడం జరిగింది. సంఘ పెద్దలు, సంఘా ఇంచార్జెస్, మరియు అధిక సంఖ్యలో, పాల్గొని. విజయవంతం చేయడం జరిగింది..

## ఘనంగా క్రిష్టస్ వేడుకలను చేసుకున్న క్రైస్తవ సోదరులు



**దొర్నిపాడు డిసెంబర్ 25 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా దొర్నిపాడు మండల కేంద్రం నందుగల,సి, యస్ ,ఐ చర్చి లో బుధవారంక్రిస్మస్ వేడుకల నుక్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో చర్చిలో ప్రార్థన చేస్తూఘనంగా జరుపుకున్నారు ఈ సందరరేగాపాస్టర్ జాషువ ప్రశాంత్ మాట్లాడుతు శాంతి కి ఏసు బోధనలుమార్గ దర్శకం అన్నారు శాంతి. సన్మార్గం లోయువత నడుచుకోవాలన్నారు మానవులు చేసిన పాపాలు హరించడానికి ఏసు ఈ లోకంలో అవతరించాడని ఆయనతెలిపారు, ఈ కార్యక్రమం లో సంఘ కాపరి నాగరాజు. సంఘ పెద్దలు సోదరులు మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కొత్తపల్లి: డిసెంబర్ 25 పల్లె వెలుగు** మండలంలో బుధవారం అన్ని గ్రామాలలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్తపల్లి సీఎస్ఐ సంఘ పాస్ట్రేట్ చైర్మన్ భరతేదివాకర్ బాబు, ఆర్సీఎం సంఘ ఫాస్టర్ బెర్నార్డ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గువ్వలకుంట్ల, వీరాపురం, లింగాపురం, శివపురం, సింగరాజుపల్లె, ముసలిమడుగు, ఎర్రమఠం, ఎదురుపాడు, కొక్కెరంచ, దుద్యాల గ్రామాలతోపాటు కొత్తపల్లి మండల కేంద్రంలోని చర్చిలలో వేకుజామునుంచే ప్రత్యేక ప్రార్థనలు, యేసుక్రీస్తు భోదనలను ప్రజలకు వివరిస్తూ క్రిస్మస్ జరుపుకొన్నారు. సిలువలను చేతపట్టీ ప్రార్థన గీతాలతో, ఇంటింటికి తిరుగుతూ సంబరాలు చేసుకున్నారు. ప్రార్థనమందిరాల్లో కేక్ లు కట్చేసుకోని క్రిస్మస్ జరుపుకున్నారు.

# చర్చీలలో క్రిస్మస్ వేడుకలు.- ప్రత్యేక ప్రార్ధనలు..







**ఏసు క్రీస్తు పుట్టిన రోజే క్రిస్మస్**
**ఆనవాయితీ ప్రకారం శిలువను ఊరేగింపు.**
**ప్రేమ శాంతి సహనం గుణాలను ఆచరించిన శాంతి దూత క్రీస్తు.**
**రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో శోభాయన మానంగా చర్చీలు.**

**బేతంచెర్ల డిసెంబర్ 25 పల్లె వెలుగు**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం నాడు బేతంచెర్ల పట్టణము మరియు మండలంలోని గ్రామాలలోని చ ర్చీలను రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. పిల్లలు,పెద్దలు అనేతేడా లేకుండా క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. నూతన వస్త్రాలు ధరించి కేకులు కట్ చేసుకొని క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభకాంక్షలు తెలుపు కున్నారు.ప్రేమ, శాంతి, సహనం గుణాలను ఆచరించిన శాంతి దూత క్రీస్తు అని ఫాస్టర్లు కొనియాడారు.,ఆనావాయితీగా బుధవారం అర్ధరాత్రి నుండే శిలువను ఊరేగింపు చేశారు.క్రీస్తు మన కోసం వచ్చారని ఫాదర్ కిరణ్ బాబు సందేశమిచ్చారు.అర్ధరాత్రి నుండే ప్రార్థనలు మొదలయ్యాయి.ఏసు క్రీస్తు శిలువను బేతంచెర్ల పుర వీధుల గుండా,సంకీర్తనలు, పాటలు పాడుతూ, భాస్కర్, లక్ష్మన్,మధు,కిషోర్,శివ తదితరులు శిలువ ఊరేగింపుకార్యక్రమం నిర్వహించారు.బేతంచెర్ల పట్టణం శేషా రెడ్డి హై స్కూల్ ప్రక్కన ఉన్న ఆర్సీఎం చర్చిలో క్రీస్తు పుట్టిన విధానాన్ని తెలియజేసే విధంగా, పశువుల పాకాను సుందరంగా ఏర్పాటుచేసి,రంగు రంగుల లైటింగ్స్ తో అలంకరించి, క్రీస్తు జననాన్ని తెలియజేయు నమూన భక్తులను హ ృదయాల్లో నిలిచిపోయింది .మొత్తంగా బేతంచెర్ల పట్టణం మరియు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ చర్చీల ఫాదర్లు, నిర్వాహకులు, భారీ సంఖ్యలో మహిళలు, తదితరులు ప్రార్థనలలో పాల్గొని క్రిస్మస్ పండుగ వేడుకలను విజయ వంతం చేశారు.

## బాక్సింగ్ ఆహ్వాన పోటీలలో పతకాలు సాధించిన నంద్యాల క్రీడాకారులను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ

**బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన నంద్యాల క్రీడాకారులు -అభినందించిన డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25 . పల్లె వెలుగు :**కోయలకుంట్ల లో సోమవారం ఏ ఎన్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ఆహ్వాన ప్రాంతీయ బాక్సింగ్ పోటీలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు 11 మంది వివిధ వయసు కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు.ఈ సందరరేగా బుధవారం కళారాధన కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి క ృష? విజేతలను,శిక్షణ ఇచ్చిన సర్దార ఖాన్,షా నవాజ్ ఖాన్ లను అభినందించారు.ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ బాక్సింగ్ లో చిన్నారులు ఆసక్తి కనపరచడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొనడానికి అవసరమైన తరీఁదు పొంది, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ సంయుక్త కార్యదర్శి సర్దార్ ఖాన్, కార్యవర్గ సభ్యుడు షానవాజ్ ఖాన్, పతకాలు సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.పతకాలు సాధించిన క్రీడాకారులు:జిలాన్,ఆదిల్, చేతన్, తన్వీర్, ముబాశిర, దేవాన్ష్, రితిక, ఆసిద్,ఆఫ్రా ,మంజునాథ్, అజయ్ లు వివిధ వయస్సు కేటగిరీలలో స్వర? పతకాలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# పత్రికా స్వేఛపై ప్రభుత్వ జులం సరికాదు

**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**
**సాక్షి జర్నలిస్టుపై అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం**

**అమరావతి పల్లె వెలుగు** : రాష్ట్రంలో పత్రికా స్వేఛ ే పై ప్రభుత్వ జూలం చూపిస్తోందని, పత్రికా స్వేఛనే హరించేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని.. వాస్త వాలు రాసే వారిపై కేసులు నమోదు చేసి భయ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు ఈ సందరరేగా రాజు నాయక్ మాట్లాడుతూ
సాక్షి' జర్నలిస్టు కేబీ శ్రీనివాసులుపై నమోదు చేసిన అక్రమ కేసు ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి ప్రజా సంక్షేమం కోసం విధులు నిర్వహిస్తున్న సాక్షి, పత్రికా స్వేఛపై ప్రభుత్వం సొంత కక్ష సాధ్యపు చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు.జర్నలిస్టులతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదన్నా రు. ప్రైవేట్ భూమి వ్యవహారంలో పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని.. స్టేషన్కు పిలిచి వేధిస్తున్నారని మునీర్అహ్మద్ అనే టీచర్ మీడియా ఎదుట తన బాధను వెళ్లబోసుకున్నాడని చెప్పారు. అదే విషయాన్ని 'సాక్షి'తో పాటు మరికొన్ని పత్రికలు ప్రచురించాయని విషయాన్ని ప్రభుత్వానికి తెలుసు సాక్షి' జర్నలిస్టు కేబీ శ్రీనివాసులుపైనే కేసు నమోదు చేయడం దారుణమన్నారు. మునీర్ ఆవేదనపై అన్ని పత్రికలు, చానళ్లలో కథనాలు వచ్చినా కేవలం 'సాక్షి' జర్నలిస్టుపై మాత్రమే కేసు నమోదు చేయ డంలో పోలీసుల ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. కేవలం జగన్ మోహన్ రెడ్డి పత్రిక కావడంతో వాళ్లనే టార్గెట్ చేస్తూ ప్రభుత్వం కక్ష సాధించేందుకు జర్నలిస్టుల పైన జులం చూపించడం



ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పూర్తిగా పత్రికా స్వేఛనే హరించడమేనన్నారు. వెంటనే శ్రీనివాసులుపై నమోదు చేసిన కేసును ఎత్తివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన సంఘాలతో మేధావులతో కలిసి ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని రాజు నాయక్ కోరారు.

## ఒడిశా గవర్నర్ గా నియమితులైన

**డా.కంభంపాటి హరిబాబు**

**విజయవాడ చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25పల్లె వెలుగు :** నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయానుభవం గడించిన, ప్రజాసంబంధాల చరిత్ర కలిగిన డాక్టర్ కంభంపాటి హరిబాబు%ొ% దక్షిణాది రాష్ట్రాల్లో కీలకమైన ఒడిశా రాష్ట్ర గవర్నర్ గా నియమితులయ్యారు ఈ సందరరేగా పలువురు కంభంపాటి హరిబాబు కు అభినందనలు తెలిపారు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు హర్షం వ్యక్తం చేస్తూ, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా, విశాఖపట్నం శాసనసభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా నిస్వార్థ సేవలు అందించిన హరిబాబు, 2021 నవంబర్ 6న మిజోరం రాష్ట్ర గవర్నర్ గా నియమితులయ్యారు.



ఆయన స్వస్థలమైన ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తాను ఐదేళ్లపాటు భాషా ప్రవీణ చదివి, ప్రస్తుతం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం గౌరవాధ్యక్షునిగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. కొంతకాలం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పనిచేసిన డాక్టర్ హరిబాబుతో 1978 నుంచి తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ నిమ్మరాజు ఆయనకు శుభాభినందనలు తెలిపారు.

## ఉత్తమ ప్రకృతి వ్యవసాయ రైతుగా సన్మానం



**జూపాడుబంగ్లా డిసెంబర్ 25 పల్లె వెలుగు** జూపాడు బంగ్లా మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామం లో వ్యవసాయ రంగంలో సమున్నత క ృషిచేసి పలువురికి ఆదర్శంగా నిలిచినందుకు పక ృతి వ్యవసాయం
ఉత్తమ రైతుగా సింగవరం పార్వతి కి' భారతరత్న పురస్కారం' బహుకరించడమైనది.
జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతు సహాయ వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో భారత రత్న పురస్కారం అవార్డు అందుకోవడం జరిగింది.

# కుందోనది వరద రక్షణ గోడ నిర్మాణము పునః ప్రారంభించాలి

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. పల్లె వెలుగు**):కేసీ కెనాల్ నూతన అధ్యక్షులకు మరియు నీటిపారుదల ప్రాజెక్టులకు చెరువులకు ఎన్నుకోబడిన అధ్యక్షులు మరియు వైస్ ప్రెసిడెంట్ కు అలాగే నంద్యాల జిల్లా కర్నూలు జిల్లా మంత్రివర్యులకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి తెలియజేసారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు నంద్యాల వరద రక్షణ గోడ నిర్మాణము కుందోనది బ్రిడ్జి ప్రారంభమై నిలిచిపోయినవి మీ తరువాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది వారు కుందూ నది బ్రిడ్జి ప్రారంభించి పూర్తి చేయలేదు. ఈ సందర్భంగా మీరు మరలా అధికారంలోకి వచ్చారు .కావున మీ అందరికీ మేము టిడిపి అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వరదల నివారణ శాశ్వత పరిష్కారం కొరకు 100 కోట్లు మంజూరు చేశారు వరద రక్షణ కూడా నిర్మాణం ప్రారంభమై ఆగిపోయినది .పునః ప్రారంభించాలని సిపిఎం ఆధ్వర్యంలో నాతోపాటు నేడు ఉన్న సిపిఎం నాయకులు 76 గంటలు నిరాహార దీక్ష భోజనం లేకుండా చేసినాము ఆనాడు వైసిపి నుండి ఎన్నుకోబడిన దివంగత భూమా నాగిరెడ్డి వరదరచ్చన గోడ నిర్మాణం కొరకు కే సి కెనాల్ అధికారులతో తెలుగు గంగా ఎస్ఆర్బిసి అధికారులతో సమావేశం నిర్వహించి ప్రారంభం చేసేట్లు చర్యలు తీసుకున్నారు .కానీ ప్రారంభం కానందున మరల కేసి కెనాల్ ఆఫీసు ఎదురుగా 48 గంటలు సిపిఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేశాం ముందు చేసిన 76 గంటల నిరాహార దీక్షలకు మంచి స్పందన రావడం అధికారులు చలనం వచ్చింది అనుకున్న కానీ రాలేదు వరద రక్షణ కూడా ప్రారంభం తర్వాత మిగిలిన డబ్బులు తెలుగు గంగ నిధులలో ఉన్న విని తెలియజేసిన ప్రారంభం చేయలేదు 48 గంటల దీక్షల సమయంలో ఆనాడు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అలాగే ఆనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గా ఉన్న మధు నంద్యాల పట్టణ ప్రముఖులు అధికారులు అందరూ మద్దతు ఇచ్చే కలెక్టర్ స్పందించి ప్రారంభిస్తామన్నారు .కానీ నేటి వరకు ప్రారంభం చేయలేదు .కావున నూతనంగా ఎన్నుకోబడిన కేసి కెనాల్ తెలుగు గంగ ఎస్ఆర్బిసి నీటిపారుదల కాల్వలర్ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు చొరవ తీసుకొని ప్రారంభించాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలిగా డిమాండ్ చేస్తున్నాను .ఈ పనులు ప్రారంభమైతే వెలుగోడు నుండి కోయిలకుంట్ల వరకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసిన నిధులతో అంటే అధికంగా ఇచ్చినారు ప్రారంభం జరిగినది కానీ పాణ్యం మండలం పరిధిలో ఉన్న తొగడుచేడు వద్ద పంట పొలాల్లో ఉన్న రైతులు నష్టపరిహారము చెల్లించాలని కోర్టు ద్వారా స్టే తెచ్చి నిలిపినారు.ఈ విషయము రాష్ట్ర రైతు నాయకులు దశరథ రామ్ రెడ్డి కి ఆ గ్రామ రైతులకు తెలుసు కావున మీరు మంత్రులు ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని రైతులకు నష్టపరిహారం చెల్లించి చాము కాలువ మద్దిలేరు కుందూ వాగుల వెంట ఉన్న ప్రజలు రైతులందరూ బాగుపడతారు.దాదాపు 16 బ్రిడ్జిలు పైకి లేపి విశాలం చేయడం వల్ల మనకు వరదలతో ఎటువంటి ఇబ్బంది ఉండదు ఈ విషయము ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు వెలుగోడు నుండి బండి ఆత్మకూరు నంద్యాల స్టేట్ బ్యాంక్ కాలనీ విశ్వనగర్ నూనెపల్లి చామకాలవ విసి కాలనీ అలాగే పద్మా నంది వద్ద ఉన్న బ్రిడ్జితోపాటు నంద్యాల హరిజన పేట నంద్యాల బయటిపేట మొదలుకొని కోవెలకుంట్ల వరకు బిర్జీలన్ని నిర్మాణము జరుగును ఈ నిర్మాణం వలన



వేలాదిమంది గ్రామీణ పేదలకు కార్మికులకు పని లభిస్తుంది రైతుల పంట పొలాలకు ఇబ్బంది లేకుండా నీటిపారుదల జరుగుతుంది వరదలు వచ్చిన సమయంలో ఈ ప్రాంతాల్లో ఉన్న ఇండ్లు ముంపుకు కాకుండా రక్షణగా ఉండగలరు కావున సత్వరము నూతనంగా ఎన్నుకోబడిన మీరందరూ ఉభయ జిల్లాల మంత్రులతో ఉభయ జిల్లాల కలెక్టర్లతో అధికారులతో ఇరిగేషన్ అధికారులతో చర్చించి నిన్నేమి తీసుకోవాలని ఆ విధంగా చేయగలరని అప్పుడే మీరు అభివృద్ధి చేసిన వారు అవుతారని తెలియజేస్తున్నాను.ఎన్నుకోబడిన తర్వాత మీరందరూ ఆ నిధులు ఏమైనాయి తెలుగు గంగా ఎస్సార్ బీసీ నిధులతో ఉన్నవా లేవా తెలుసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు పైన ఒత్తిడి తెచ్చి మా ఉద్యమ ఫలితానికి న్యాయం చేసినట్లు పేద ప్రజలకు రైతులకు కార్మికులకు న్యాయం చేసినట్లు ఉంటుందని కావున వెంటనే వరద రక్షణ కూడా నిర్మాణము తో పాటు బ్రిడ్జిల నిర్మాణం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలిగా మీకు డిమాండ్ చేస్తున్నాను మీరు అభివృద్ధి చేయలేదని మరలా ఆందోళన చేయక తప్పదని తెలియజేస్తున్నాను మస్తాన్వలి ఆవాజ్ జిల్లా కార్యదర్శి నంద్యాల

## పద్మావతి నగర్ లో ప్రారంభం అయిన సి.సిఐ.రోడ్డు పనులు



**నంద్యాల బ్యూరో. డిసెంబర్ 25. పల్లె వెలుగు** :నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో సి.సిఐ. రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి.గతంలో వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నుంచి కొత్త మేర అప్పట్లో దాదాపు 3 కోట్లతో రెండు ప్రక్కల సి.సిఐ.రోడ్డు పనులు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి మరి కొంత సి.సిఐ.పనులు మొదలు పెట్టారు.సంపన్నులు,షాపింగ్ మాల్స్ అధికంగా ఉన్న ప్రాంతంలో కోట్లాది రూపాయలతో సి. సి.రోడ్లు వేయడం సంతోషమే.సి. సి.రోడ్డు నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్ కు అధికారులు చెప్పినట్టు సమాచారం.కూటమి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో నిర్మించే రోడ్లు క్వాలిటీ కంట్రోల్ అధికారులు టెస్టింగ్ చేస్తారనే నేపథ్యంలో నాణ్యత లో రాజీ పడకుండా సి. సి.రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.నాణ్యతతో నిర్మిస్తారో లేదో వేచి చూద్దాం.?

## ఎన్జీఓ కాలని ప్రధాన రహదారిలో ఈ గుంతలు పూడ్చండి బాబోయ్



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. పల్లె వెలుగు** నంద్యాల పట్టణం ఎన్జీఓ కాలనీలో నాలుగు,అయిదు ప్రాంతాల్లో గుంతలు పూడ్చండి బాబోయ్ అంటూ ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగ నుంచి రామాలయం వరకు అక్కడక్కడ కొలయిలకు తీసిన గుంతలు పడ్డాయి.కొళాయి పూడ్చడానికి డబ్బులు తీసుకుంటారు అడుగులు ఇంత గుంతలు మాత్రం పుడ్చరు.పాఠశాలలు,కోచింగ్ సెంటర్లు అధికంగా ఉండడంతో విద్యార్థులు తరుచూ క్రిందపడిపోతున్నారు.చిన్నపాటి వర్షం వస్తే గుంతలు కనిపించక ఎందరో క్రింద పది గాయాల పాలు అవుతున్నారు.కూటమి ప్రభుత్వం సంక్రాంతి లోపు గుటలు పూ డ్చాలని అధికారులకు ఆదేశించారు.అధికారులు జర ఇటువైపు చూసి గుంతలు పూడ్చుతారని ప్రజలు ఆశిస్తున్నారు.



## భగవత్ సేవా సమాజ ఆధ్వర్యంలో ధనుర్మాస పుజాలు




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. పల్లె వెలుగు**):ఈ మాసం 16వ తారీకు నుంచి ధనుర్మాసం ప్రారంభమైనది, ఈ ధనుర్మాసంలో భగవత్ సేవా సమాజ వారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఉన్నారు, అందులో భాగంగా 26 12 2024 అనగా గురువారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన తులసితో, లక్ష తులసి అర్చన, తదుపరి గోదాదేవి అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన కూడారై నివేదన అంటే అమ్మవారికి ప్రీతికరమైన పాయసం నివేదన చేయబడును. ఈ పూజకు వచ్చే భక్తులందరికీ ఒక విన్నపం మీకు తోచినంత తులసి తీసుకొని వచ్చి స్వామివారికి సమర్పించ వలసినదిగా కోరడమైనది.అలాగే ఈ మాసం 28 12 2024 అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు మన ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ఉంజల్ సేవ అత్యంత భక్తితో, మంత్రగానములతో, భక్తి సంగీతములతో నేత్రపర్వంగా శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును.ఈ ధనుర్మాసంలో ఈ కార్యక్రమము లను తిలకించి ఆ దేవదేవుని ఆశీర్వాదము పొందగ లని భగవత్ సేవా సమాజ్ సభ్యులు కోరారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై శరత్ కుమార్ రెడ్డి.



**నందికొట్కూరు /పగిడ్యాల డిసెంబర్ 25పల్లె వెలుగు**
పగిడాల మండల పరిధిలోని లక్ష్మాపురం అంచె వద్ద బుధవారం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో వాహనాల తనఖి చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఎలాంటి పత్రాలు లేని వాహనాలపై జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఆయన వాహనదారులకు సూచించారు. పలు వాహనాలకు ఉన్న పెండింగ్ చలానాలను కట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ జయంతి వేడుకలు

**- అభివృద్ధి మరియు సుపరిపాలన యొక్క శకానికి నాంది పలికిన నాయకుడు**

**- వాజ్ పేయికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు-:**



**పాములపాడు డిసెంబర్ 25 పల్లె వెలుగు**
మండల కేంద్రమైన పాములపాడు లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకుల అధ్యక్షతన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా చల్లా దామోదర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఆయనకు గౌరవప్రదమైన నివాళులు.. బలమైన, సంపన్నమైన మరియు స్వావలంబన కలిగిన భారతదేశాన్ని నిర్మించేందుకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన దృష్టి మరియు లక్ష్యం కొనసాగుతుంది. విక్షిత్ భారత్ సంకల్పానికి బలం చేకూర్చేందుకు."ఒక వీడియో సందేశంలో, అతను వాజ్‌పేయి వారసత్వం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసాడు, "నేడు, అటల్ జయంతిని పురస్కరించుకుని, 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకుంటున్నారు. సుపరిపాలన అంటే కేంద్రానికి అధికారం అనే భావన లేకుంటే సేవాభావం."పౌరులు తమ బాధ్యతలను నెరవేర్చాలని ఆయన కోరారు, "ఈ 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా మరియు అటల్‌జీని స్మరించుకుంటూ మన లక్ష్యాలను సాధించడమే మన లక్ష్యం కావాలి. ఇది ప్రజల నిరీక్షణ, ఇది అటల్ బిహారీ పాఠంమని తెలిపారు. అటల్ జీ సాంస్కృతిక జాతీయవాదాన్ని పని సంస్కృతిగా మార్చారు మరియు ఎల్లప్పుడూ దేశ భద్రత మరియు ప్రజా సంక్షేమాన్ని ప్రధానం చేశారు. రాజకీయ జీవితంలో తన స్వఛతే మరియు స్వీయ నిగ్రహంతో బిజెపిని ప్రజలలో ప్రాచుర్యం పొందారు. ధ్రువ నక్షత్రం వలె, అటల్ జి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటారు. దేశప్రజలు ఎప్పటికీ దేశసేవ మార్గంలో ఉన్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్, హేమచంద్ర, రామకృష?డు, నాగరాజు, రాజశేఖర్ శెట్టి, ఆవులయ్య, గోపాలకృష?మూర్తి పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సీడ్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు డిసెంబర్ 25 పల్లె వెలుగు**
నందికొట్కూరు పట్టణంలో రబ్బాని కాంప్లెక్స్ ఎదురుగా బుధవారం టీడీపీ యూనిట్ ఇంచార్జ్ చంద్రేష్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సిడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సిడ్స్ షాప్ నిర్వాహకులు పగి డ్యాల మండల టిడిపి యూనిట్ ఇన్చార్జ్ చంద్రష్ ఎమ్మెల్యే కు పూల బొకే అందిస్తూ సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సిడ్స్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లాయర్ జాకీర్ హుస్సేన్, క్లస్టర్ ఇంచార్జి ముర్తుజవాలి, టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, నిమ్మకాయల మోహన్, కళాఖర్, నిమ్మకాయల రాజు, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, చిన్న వంశీ, ప్రకాశం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27 తేదీన సర్వసభ్య సమావేశం



**జూపాడుబంగ్లా డిసెంబర్ 25 పల్లె వెలుగు** జూపాడుబంగ్లా మండల పరిషత్ సరసభ్య సమావేశాన్ని శు క్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి గోపిక ృష? తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ సువర?మ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయా శాఖల అధికారులుతప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు ఆయా గ్రామాల్లోని ఉన్న ప్రధాన సమస్యలను సమావేశ ద ృష్టికి తీసుకురావాలన్నారు.

## నాటు సారా తయారీ తవరాలపై కొనసాగుతున్న ఎక్సైజ్ పోలీస్ దాడులు.



**నందికొట్కూరు డిసెంబర్ 25 పల్లె వెలుగు** కర్నూల్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్ సూచనల మేరకు బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని కొళ్ల బావాపురం గ్రామానికి దక్షిణ దిశగా ఉన్న అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ భట్టి లపై నందికొట్కూర్ ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు, ఆత్మకూరు సిఐ కిషోర్ కుమార్, ఎస్సై జఫ్రుల తమ సిబ్బందితో కలిసి ఆకస్మిత దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారు కి సిద్ధం చేసిన 1000 లీటర్ల బెల్లం ఉట డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు సిఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారుచేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో నందికొట్కూర్ ఎక్సైజ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్స్ శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుల్స్ శివన్న, సుధీర్ కుమార్, మధు కుమార్ పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది





**క్రైస్తవుల సంక్షేమం,భద్రత మా బాధ్యత**

**క్రైస్తవ సోదరుల సంక్షేమ, అభివృద్ధికి అనేక పధకాలను అందజేస్తున్న కూటమి ప్రభుత్వం..,**

**క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి**

ఏలూరు చీఫ్ బ్యూరో,డిసెంబరు25: పల్లె వెలుగు క్రైస్తవుల అభివ ృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

బుధవారం నూజివీడు నియోజకవర్గము చాట్రాయి మండలంలో పలు క్రైస్తవ ప్రార్ధనా మందిరాల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

చాట్రాయి మండలం చిత్తపూరు,తుమ్మగూడెం చాట్రాయి గ్రామాల్లో ఆర్ సి యం, ప్రార్ధనా మందిరాల్లో గ్రామ పెద్దలు ,చర్చి ఫాదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్టమస్ వేడుకల్లో ఆయన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందరరేగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు రాష్ట్ర మంత్రి పార్థసారథి అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ

ప్రేమ శాంతి సామరస్యానికి క్రైస్తవులు ప్రతీకలన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అండగాఉంటుందన్నారు.మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివ ృద్ధి సంక్షేమానికి రూ.150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ సంక్షేమానికి వారి అభివ ృద్ధికి ,జెరుసలేము యాత్రకు ,విదేశీ విద్యను అభ్యసిం చడానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని వాటిని క్రిస్టియన్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని దానికి కావలసిన తన వంతు సహాయ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. యేసయ్య నడిచిన మంచి మార్గంలో నడిస్తే అంతా మంచే జరుతుందన్నారు. యేసయ్య నడిసిన మార్గంలో నడీస్తే కష్టాలు పోయి సంతోషధాయకమైన జీవనం కొనసాగించవచ్చునన్నారు. చెడు మార్గంలో నడుస్తే అన్నీ కష్టాలే ఎదురవుతాయని అందుకే ప్రతీ ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని అదే ప్రభు సందేశం అన్నారు. క్రీస్తు ఈ లోకంలో ప్రేమను పంచారని ప్రేమతో లోకంలో దేనినైనా జయించవచ్చునన్నారు.

అందరూ ప్రేమ కలిగి ఐక్యమత్యంతో నడవాలని కోరారు. చెడు మార్గం వీడి మంచి మార్గంలో అందరూ నడవాలన్నారు.

గతంలో 255 క్రైస్తవ మందిరాలకు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం కూడా మాదే అన్నారు. గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివ ృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ప్రభు ఆశీస్సులతో జిల్లా రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి తెలియజేసారు

ఆయురారోగ్యాలతో ఐష్టైస్వర్యాలతో సంతోషాలతో జీవించాలని ప్రార్ధించానన్నారు , ప్రభు వారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు.

నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగులు నింపాలని విజయాలు సిద్ధించాలని ప్రభువును ప్రార్థించానన్నారు ప్రభు వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సంతోషాలతో అభివ ృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలుసహకరించాలన్నారు .క్రీస్తు వారి ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.ప్రభు వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో స్థానిక నాయకులు చర్చి ఫాదర్లు ,సిస్టర్స్, చర్చిపెద్దలు కుమార్, తెలుగుదేశం కూటమి నాయకులు రఘు, గణేష్, నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ బలోపేతమే లక్ష్యంగా గోకులాల నిర్మాణం

**పాడి, పంటల అభివృద్ధే దేశాభివృద్ధి**

**గోకులం పథకం కింద షెడ్లనిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు**

**ఉపాధి హామీ పథకం కింద రాయితీ**

**పశుపోషకుల్లో ఆనందం**

**చాట్రాయిలో రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి**



నూజివీడు, చీఫ్ బ్యూరో డిసెంబరు 25: పల్లె వెలుగు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివ ృద్ధి కోసం చర్యలు చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి చెప్పారు. బుధవారం మండల కేంద్రమైన చాట్రాయిలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం చెడ్డును రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 90 శాతం సబ్సిటీ తో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని ఆర్హులైన ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పశువుల షెడ్ల నిర్మాణానికి రైతులు సహకరించి తద్వారా పశువుల పెంపకం అభివ ృద్ధితో దేశాభివ ృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు జాతీయ లైఫ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు,పశువుల పెంపకం దారులకు నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వము అనేక రుణాలు అందజేస్తుందన్నారు.

వీటిని ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సన్న ,చిన్నకారు రైతులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక రుణాలను అంది పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రుణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సన్న, చిన్న, కారు రైతులకు ప్రోత్సాహకరమైన ఎలీలీణాలు అందుబాటులో ఉన్నాయి అని వాటిపై అవగహన పెంచుకొని ఎలీలీణాలను పొందాలని తద్వారా వ్యాపారాభివ ృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు పిలుపు నిచ్చారు.

రైతులకు, ఎలీలీణాలపై అవగహన మరియు వాటి లబ్ధిపై, వాటిని పొందే విధానంపై బ్యాంకర్స్, మరియు, అగ్రికల్చర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతీ నెల ఒక మీటింగ్ ఏర్పాటు చేసి రైతులకు,ముక్యంగా పశువుల పెంపకం దారులకు ఎలీలీణాలను అందించే భాధ్యత మీ పై ఉందని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే ఆర్థిక ఫలాలు లాభాలు అంది పుచ్చుకోవచ్చని మంత్రి సూచించారు. గొర్రెలు, మేకలు,పశువుల, మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి కోటి రూపాయలు వరకు ఎలీలీణం 50 శాతం సబ్సిటీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు.దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడి ఎలీలీణాలను విస్త ృతంగా గ్రామ స్థాయిలో ప్రసారం చేయవలసిన బాధ్యత బ్యాంకర్స్, మరియు ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు.ఏ ఒక్క రైతులకు బ్యాంకర్స్ ఎలీలీణాలు ఇవ్వమని చెప్పిన పక్షంలో నా ద ృష్టికి తీసుకొస్తే తక్షణమే బ్యాంకర్స్ తో మాట్లాడి ఎలీలీణాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఘంట మురళి,పశుసంవర్ధక అధికారులు, స్థానిక తెలుగుదేశం,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరి...

**ఏవో పవన్ కుమార్...**



వెలుగోడు డిసెంబర్ 25 పల్లె వెలుగు వెలుగోడు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ వెలుగోడు రేగుడగూడూరు నందు బ్యాంకు ఖాతా కలిగిన రైతులకు ఈకేవైసీ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకుల నందు ఖాతాలను ఆన్లైన్ అంతర్జాలం చేయడమైనది కనుక 4265 మంది రైతులు ఖాతాల సవరణకు సంబంధిత గ్రామ సచివాలయం నందు ఈకేవైసీ చేయించుకోవాలి, అట్టి చేయించుకున్న వారికి మాత్రమే పంట రుణాలు ప్రభుత్వ సబ్సిడీలు తదితర బ్యాంకు సేవలు అందుతాయి. కావున రైతులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని ఏవో కోరడమైనది.

# క్రిస్మస్ సందరరేగా ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. పల్లె వెలుగు :నంద్యాల స్థానిక తోట లైన్ ఏరియాలో క్రిస్మస్ సందరరేగా మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్ ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సుఖసంతోషాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుసేని , ఉప్పరి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# క్రిస్మస్ పర్వదిన ప్రార్థన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



నందికొట్కూరు డిసెంబర్ 25 పల్లె వెలుగు నందికొట్కూరు పట్టణంలోని, సి ఎస్ ఐ , ఏబీయం పాలెం నందు ఏబీయం సంఘం చర్చి లో బుధవారం క్రిస్మస్ పర్వదిన ప్రార్థన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఏ సందరరేగా ఎమ్మెల్యే కు ఏబీయం పాలెం చెందిన టిడిపి సినియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలెద్దుల రాజన్న, కాటేపోగు వంశీ,కాటేపోగు జాన్ తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం కౌన్సిలర్ చిన్న రాజు, జాకీర్ హుస్సేన్,భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జెస్ ముర్తు జావలి , లాయర్ జాకీర్ హుస్సేన్ , లతో కలిసి ఎమ్మెల్యే గిత్త జయసూర్య క్రిస్మస్ పర్వదిన ప్రత్యేక ప్రార్థన వేడుకల్లో ఆయన పాల్గొని క్రీస్తు సందేశాన్ని, ఆయన చూపిన మార్గాల్లో నడవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఆడివప్ప,టిడిపి తెలుగు యువత ప్రవీణ్ రగడ,ప్రకాశం, చిన్న వంశీ, గుండెపోగు కిరణ్ ఏబీఎన్ పాలెం సంగస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లకు 254.48 కోట్లు చెల్లింపు: బీసీ సంక్షేమ మంత్రి సబిత





మంగళగిరి చీఫ్ బ్యూరో డిసెంబర్ 25 పల్లె వెలుగు స్థానిక సంస్థలు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలుకు నిర?యం తీసుకున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు .టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ జనవరి సీడాప్, బీసీ వెలేూర్ శాఖ ఆధ్వర్యంలో 10 వేల మందిని వ్యాపారవేత్తల తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం జరుగుతుందని ఆమె అన్నారు. ఫ్రీ, ప్రోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 కోట్లు చెల్లింపన్నారునెలాఖరులోగా 104 బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు అలాగే కాపు భవనాల నిర్మాణానికి రూ.5.41 కోట్లు కేటాయిస్తున్నట్లు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలుకు నిర?యంఅన్నారు. బీసీలను నట్టేటముంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు.

## బంగారు డాలర్ అప్పగింత



మహానంది,డిసెంబరు 25, పల్లె వెలుగు మహానందీశ్వర స్వామివారి దర్శనానికి వచ్చి కొనేటిలో జారవిడుచుకున్న బంగారు డాలర్ ను భక్తుడికి అప్పగించారు.బుధవారం హైదరాబాదుకు చెందిన రాజశేఖర్ అనే భక్తుడు స్వామివార్ల దర్శనార్థమై మహానందికి వచ్చారు.కొనేటిలో స్నాన మాచారిస్తుండగా బంగారు డాలర్ జారి పడిపోయింది.అక్కడే విధుల్లో ఉన్న హెూమ్ గార్డ్ శివరాంకు సమాచారమిచ్చారు. దేవస్థానం ఏఈఓ మధు ఆదేశాలతో స్థానిక చెంచులతో వెతికించి భక్తుడికి అప్పగించారు.దేవస్థానం అధికారులకు భక్తుడు అభినందనలు తెలిపారు.

### క్రిస్మస్ సందర్బంగా సీఐటీయు ఆధ్వర్యంలో ఆటల పోటీలు.



బేతంచెర్ల డిసెంబర్ 25 పల్లె వెలుగు . బేతంచెర్ల పట్టణం డ్రైవర్స్ కాలనీ కోట పేట పిల్లలకు క్రిస్మస్ సందర్భంగా పరుగు పందెం, కబడ్డీ పోటీలను సీఐటీయూ జిల్లా నాయకురాలు జి. షేబారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలో సుహానా మొదటి బహుమతిని గెలుచుకుంది, పోటీలలో గెలుపొందిన పిల్లలకు షేబారాణి బహుమతులను ప్రధానం చేశారు.



## డోన్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

### రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో అలంకరించిన చర్చి

పల్లె వెలుగు డిసెంబర్ 25 పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో బుధవారం క్రిస్టమస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో చేసుకున్న క్రైస్తవ సోదర, సోదరీమణులు ఈ కార్యక్రమంలో రెవరెండ్ రాజేంద్ర బాబు మాట్లాడుతూ ప్రేమ, దయ, సదావేన, శాంతి, కరుణ, అనేవి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలు ప్రతి వ్యక్తి ఈ సుగుణాలను ఆచరించి శాంతి దానధర్మాలకు ఆలంబనగా నిలవాలి ఈ క్రిస్టమస్ మానవాళి జీవితాల్లో వెలుగులు నింపాలి. శాంతి సహనం గుణాలను ఆచరించిన శాంతిదూత ఏసుక్రీస్తు అని కొనియాడారు. చర్చిలోప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. యువత సన్మార్గంలో నడుచుకోవాలన్నారు మానవుల చేసిన పాపాల భరించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలో అవతరించాడని చెప్పారు. బుధవారం అర్ధరాత్రి నుండి చర్చిలో కేక్ కటింగ్ లు,ప్రత్యేక ప్రార్థనలు అర్ధరాత్రి 12 గంటలకు డోన్ పట్టణంలోని పురవీధుల గుండా కీర్తనలు పాటలు పాడుతూ సిలువను ఊరేగింపు చేశారు. ఆరాధన అనంతరం సంఘాన్ని దేవుడు దీవించాలని చెప్పి ముగింపు దీవెనలు ఆశీర్వదించాడు. రెవరెండ్ సామెల్ బాబు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిడిపి యువ నాయకులు భార్గవరామ్ భూమా జగత్ ను కలిసిన నీటి సంఘాల అధ్యక్షులు



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 25 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామం నీటి సంఘం ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఇరిగేల మహేశ్వర్ రెడ్డి గ్రామ టీడీపీ నాయకులు . టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని మరియు టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు అలాగే దొర్నిపాడు మండలం శాఖ రాజు వేముల నీటి సంఘాల ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎన్నికైన లింగుట్ల వెంకట నాయుడు గ్రామ టిడిపి నాయకులు టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత రెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామును మర్యాదపూర్వక కలిసి వారు ఇరువురిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు నీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన వారందరినీ అభినందించారు

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25 . పల్లె వెలుగు నంద్యాల లోని పలు చర్చిలలో జెకె ఫంక్షన్ హాల్ నందు అందనం ఏసన్న ఏర్పాటుచేసిన , నూనెపల్లె హరిజనవాడ సిఎస్ఐ చర్చి పాస్టేట్ 4 నందు , సాయిబాబా నగర్ నందు తెలుగు బాపిస్ట్ రక్షణాలయం , సాయిబాబా నగర్ నందు యేసు కృపా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు అందనం సుధాకర్ ఏర్పాటుచేసిన , నంద్యాల సిఎస్ఐ పెద్ద చర్చి నందు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది . అనంతరం అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీదేవి , జైనబి , వార్డు ఇంచార్జ్ జోసఫ్ , పాల్ , మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్ , బ్యాంకు తిమ్మయ్య , బుగ్గరాముడు , నూనెపల్లె జయప్రకాష్ , నందం బాబురావు , భాస్కర్ , ఎన్ఎండి షాకీర్ , వెంకటేశ్వర్లు , కాజా , సురేష్ తదితరులు పాల్గొన్నారు



## తెలుగుగంగ ప్రాజెక్టు డిసి -8 చైర్మన్ శజ్జ రెడ్డి

పల్లె వెలుగు చాగలమర్రి న్యూస్ : మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో సల్లా నాగరాజు గృహంలో టీడీపీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు శజ్జ రెడ్డికి శాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.సల్లా నాగరాజు మాట్లాడుతూ ఆళ్ళగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిలప్రియ ప్రతి ఒక్క కార్యకర్తని గుర్తు పెట్టుకొని పదవులు ఇస్తుందని తెలియజేశారు.ఎలక్షన్ టైం లో శజ్జ రెడ్డి పార్టీ కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొని , ఆడ బిడ్డగా భూమ అఖలప్రియ వెన్నంటి నిలిచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిందని చెప్పుకొచ్చారు.తన శ్రమను గుర్తించి ఈరోజు ఇలాంటి పదవి ఇవ్వడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు.చెప్పుడు మాటలు విని టీడీపీ పార్టీ గురుంచి చెడుగా ప్రచారం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలిమి హుస్సేన్ వల్లి , %ుచీుఖజ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు టైలర్ బాషా , కామిశెట్టి రమేష్ ,వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి , సయ్యద్ బషీర్ , టంగుటూరి పీరయ్య , చోటు , వెంకటయ్య , బాల దస్తగిరి , లక్ష్మి నారాయణ గౌడ్ , టీడీపీ నాయకులు అభిమానులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



## సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం డిసెంబర్ 25 పల్లె వెలుగు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (25.12.2024) నాట్య వేదకళానిలయం, కర్నూలు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో గణపతిప్రార్థన, శివపంచాక్షరీస్తోత్రం, నవదుర్గాస్వరూపిణి, బ్రహ్మాంజలి, కాలభైరవాష్టకం తదితర గీతాలకు, అష్టకాలకు తేజేశ్వర్, మనోహరరావు, తేజస్విని, మానస, జ్యోతిర్మయి, త్రిపుర, లిఖిత, సాత్విక, గీతాంజలి, గాయత్రీ, కిరణ్మయి, కోమలి, సుదీక్ష, ధనలక్ష్మీ భవిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

### శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

### అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు.: ఎస్సై వరప్రసాద్



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 25పల్లె వెలుగు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ సందర్భేగా అనుమతి లేకుండా ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన

సంవత్సరం, సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని గ్రామాల్లో ప్రజలు ఎక్కడైనా ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేయదలిస్తే సంబంధిత పంచాయితీ అధికారుల అనుమతి తీసుకుని వారు సూచించిన ప్రదేశాలలో ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా కాకుండా ఎక్కడ పడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేసిన యెడల లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

### ఘనంగా అటల్ బిహారి వాజీ పేయి శత జయంతి వేడుకలు.



బేతంచెర్ల డిసెంబర్ 25( పల్లె వెలుగు ). బేతంచెర్ల పట్టణం లో బుధవారం నాడు బీజేపి కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి శత జయంతిని పురస్కరించుకొని బీజేపి మండల నాయకులు మధు మోహన్ రెడ్డి, మారుతీ కృష?, నాగమోహన్, లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసిఘనంగా నివాళులు అర్పించారు.దేశానికి ఆయన చేసిన సేవలను, ఆయన నిరాడంబరతను కొనియాడారు. అటల్ బిహారి వాజీపేయి ఒక మహెూన్నత వ్యక్తి అని, ఆయన ఆశయ సాధన కొరకు మనమందరము కృషి చేయాలన్నారు.

### తిమ్మాపురం గ్రామంలో అయ్యప్ప స్వామికి విశేష పూజలు



మహానంది డిసెంబర్ 25 పల్లె వెలుగు – మహానంది మండలం కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని రామాలయంలో బుధవారం సందర్భేగా అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి గురుస్వామి భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు,కళ్యాణ్,మహేష్ అయ్యప్ప దీక్షాపరులు పంచామృతాభిషేకం,అలంకార పూజ,హారతి పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.దీక్షపారులు సాయత్రం భజన సంకీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు,శివ దీక్షాపరులు,భక్తులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర మద్యం అక్రమ రవాణా పట్టివేత



**నెల్లూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 25 పల్లె వెలుగు** నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎక్సైజ్ అధికారులు భారీగా మద్యం అక్రమ రవాణాను పట్టుకున్నారు. మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్ లో 37 ఫుల్ బాటిల్స్ డిఫెన్స్ క్యాంటీన్ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో శ్రీనివాసులు రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి, ఉదయగిరి ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అతన్ని కోర్టు ముందు హాజరుపరిచారు.

ఈ ఘటనపై ఎక్సైజ్ సీఐ తన్నీరు లక్ష్మణస్వామి మీడియాతో మాట్లాడుతూ, మద్యం ఎవరైనా అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సాటి మానవాళికి సహాయ పడటమే క్రీస్తు సందేశం

### - మైనార్టీల సంక్షేమానికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**పెదవేగి, చీఫ్ బ్యూరో డిసెంబర్25 పల్లె వెలుగు** మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియజేశారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పలువురు కూటమి నాయకుల తో కలిసి కేక్ కటింగ్ ను చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ సమాజంలోని సాటి మనిషికి సహాయపడుతూ జీవించడమే క్రీస్తు సూచించిన సన్మార్గమని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మైనార్టీ వర్గాల ప్రజలు ఆకలి బాధలు, దౌర్జన్యాలు, దాడులతో బిగ్గుబిక్కుమని బతికారనీ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.

మైనార్టీల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి సహకరించేలా వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు స్వయం ఉపాధి కోసం రుణాలను అందించడం పట్ల కూడా కూటమీ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. క్రిస్మస్ పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని ప్రతి కుటుంబం సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. అన్ని మతాలను, కులాలను సమానంగా గౌరవించి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడటమె కూటమి ప్రభుత్వం ధ్యేయం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..

ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జి నేతల రవి సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తుఫాను ధాటికి అన్నదాతల ఆందోళన



**వెలుగోడు డిసెంబర్ 25 పల్లె వెలుగు** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ద్రోణి ప్రభావం కారణంగా కురుస్తున్న మోస్తారు వర్షాలతో వెలుగోడు మండలంలోని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం వెలుగోడు గుంతకంద్యాల అబ్దుల్లాపురం బోయరేవుల వేల్పనూరు మాధవరం గ్రామాల్లో విస్తారంగా వరి పంట సాగు చేశారు ప్రస్తుతం పంటలన్నీ కోత దశకు చేరుకోవడంతో పంట నూర్పిడి పొలాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు వర్షంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు

## సంక్రాతికి మార్కెట్ యార్డ్ కమిటీ ల నియామకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం..!



**అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 25పల్లె వెలుగు**

ఏఎంసీ చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు...

క్షేత్ర స్థాయిలో 10 వేల పదవులు దక్కే అవకాశం...

కూటమి నేతలకు కొత్త సంవత్సరం బహుమతిగా

రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలకు కొత్త సంవత్సరం ఆరంభంలోనే నామినేటెడ్ పదవుల బహుమతి లభించనుంది.

సహకార సంస్థలు, మార్కెట్ కమిటీల పదవులను జనవరిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది.

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ దాదాపు 10వేల పదవులు క్షేత్రస్థాయి నేతలకు దక్కనున్నాయి.

వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలోపు వాటికి నామినేటెడ్ పాలక వర్గాలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా 2,300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉన్నాయి.

వీటిలో ఒక్కోదానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేట్ చేయడం ద్వారా మొత్తం 6,900 మందికి అవకాశం లభించనుంది.

వీటిలో ప్రత్యేకించి రిజర్వేషన్లు లేకపోయినా స్థానిక పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకొని సామాజిక న్యాయం పాటించాలని సర్కారు సూచించింది.

ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఖరారు చేసే బాధ్యతను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు.

సంక్రాంతి నాటికి ఈ పదవులు భర్తీ చేయాలన్న యోచనలో ఉన్నారు.

రెండోదశలో జిల్లా సహకార బ్యాంకులు, జిల్లా మార్కెటింగ్ సంస్థలకు కూడా ముగ్గురు సభ్యుల పాలక వర్గాలను నియమిస్తారు.

తర్వాత రాష్ట్ర సహకార బ్యాంకు పాలక మండలిని ఖరారు చేసి నామినేట్ చేస్తారు.

జిల్లా స్థాయి పదవులు ఆశిస్తున్న నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు.

సహకార సంస్థల్లో వ్యవసాయేతర సంఘాల పదవులు కూడా భర్తీచేసే యోచనలో ప్రభుత్వం ఉంది.

వందల సంఖ్యలో మత్స్యకార సొసైటీలకు కూడా నామినేటెడ్ పాలక వర్గాలు నియమించే కసరత్తును సహకార శాఖ చేపట్టింది.

వీటినీ జనవరిలోనే భర్తీ చేసే అవకాశం ఉంది..!?

గొర్రెల పెంపకందారుల సొసైటీల పాలక వర్గాల నియామకంపైనా ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గాల నియామక కసరత్తు ప్రభుత్వ స్థాయిలో జరుగుతోంది.

వీటికి ఎన్నికలు ఉండవు.

రెండేళ్ల కాల పరిమితితో నామినేటెడ్ పాలక వర్గాలను నియమిస్తారు.

రాష్ట్రంలో 222 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.

ఒక్కో కమిటీలో చైట్కర్మన్‌తో కలిపి 15 మంది సభ్యులను నియమిస్తారు.

ఈ కమిటీల చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వు చేయాలని ప్రభుత్వం నిర?యించింది.

రొటేషన్‌లో భాగంగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు రిజర్వేషన్‌లో ఉన్న చైర్మన్ పదవులు జనరల్ అవుతాయి.

ఇప్పుడు జనరల్‌లో ఉన్నవి రిజర్వేషన్‌లోకి వస్తాయి.

## ఏపీలో పశువులకూ.. గుర్తింపు కార్డు (ఆధార్)

**అమరావతి : చీఫ్ బ్యూరో డిసెంబర్ 25 పల్లె వెలుగు**

ఏపీలో పశువులకూ గుర్తింపు నంబరు (పశు ఆధార్) ఇవ్వనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదరనాయుడు చెప్పారు. ఇనార్మేషన్ నెట్వర్క్ ఫర్ యానిమల్ ప్రొడక్టివిటీ అండ్ హెల్త్ అనే నెట్వర్క్ ద్వారా 12అంకెల నంబరును చెవి పోగుపై ముద్రించి, పశువులకు వేయడానికి రూపొందించినట్లు తెలిపారు. బార్ కోడింగ్తో పశు యజమాని పేరు, చిరునామా, పశువు వివరాలను ఐ ఎన్ ఏ పి హెచ్ అనే ఆన్లైన్ పోర్టల్లో నిక్షిప్తం చేస్తామని చెప్పారు.



## సి ఎస్ ఐచర్చి ప్రార్థనల్లో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 25 పల్లె వెలుగు** పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ సందరరేగా ప్రత్యేక ప్రార్ధనల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి గంగుల రామిరెడ్డి , ఆజాద్, దామోదర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రమేష్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందరరేగా సి ఎస్ ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ జి టైటస్ బాబు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అనంతరం మాదం చెన్నయ్య ,మాదం కిషోర్ తదితరులు మాజీ ఎమ్మెల్యే గంగుల నానిని పూలమాలలు శాలువతో సన్మానించారు ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . ఏసుక్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్ రోజున క్రైస్తవులందరితో కలసి సిఎస్ఐ చర్చి ప్రార్ధనలో పాల్గొనడం అద ృష్టంగా భావిస్తునన్నారు .



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**శిరివెళ్ళ:(యర్రగుంట్ల)** మండల పరిధి లోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని ఆర్సిఎం చర్చి ఫాదర్ ప్రకాష్ ఆధ్వర్యంలో కిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.


స్థానిక కాలనీలోని క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థన జరిపారు. ఏసుక్రీస్తు పాటలు పాడుతూ పరిక్రమణ చేశారు. చిన్నారుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొని నక్క మృతి

**నెల్లూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 25 పల్లె వెలుగు**

నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై ఆత్మకూరు సమీపంలోని వెంకటరావుపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మ ృతి చెంది ఉన్న నక్క..గుర్తు తెలియని వాహనం తలపై ఢీకొనడంతో నోటిలో రక్తం వస్తూ ఉన్న ఆనవాళ్ళతో రోడ్డు పక్కన పడి మ ృతి చెందిన నక్క

ఈమధ్య తాగునీటి కోసం తరచూ.. అడవుల్లోంచి ఆత్మకూరు పట్టణంలోని పొలాల్లోకి వస్తున్న వన్యప్రాణులు..



Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959